


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం | 13 మే 2025

పేజీలు 8


ఘనంగా శ్రీ మఠం పీఠాధిపతి

# పట్టాభిషేక మహెూత్సవం

- శ్రీమఠంలో ప్రత్యేక హెూమాలు
- హాజరైన పలువురు ప్రముఖులు
- రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న సినీ నటుడు ఉపేంద్ర
- శ్రీ మఠం పీఠాధిపతికి భక్తుల సన్మానం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థులు 13వ వేదాంత సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం సోమవారం ఘనంగా జరిగాయి. ఈ శుభకార్యం పురస్కరించుకొని శ్రీ మఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ మూల రాతి మూలరాములకు నరహరసింహా దేవులకు భక్తిశ్రద్ధలతో

మిగతా 2లో


పీఠాధిపతి ఆశీస్సులు పొందుతున్న సినీనటుడు ఉపేంద్ర

శ్రీశైలం డ్యామ్ భద్రతకు

- డ్యామ్ ను పరిశీలించిన సెంట్రల్ డిజైనింగ్ ఆర్గనైజేషన్ బృందం

# ఎలాంటి ఇబ్బంది లేదు


శ్రీశైలం డ్యాంను సెంటల్ డిజైనింగ్ ఆర్గనైజేషన్ బృందం పరిశీలిస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం డ్యామ్ భద్రతకు ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదని రాష్ట్ర జల వనరుల శాఖ సెంట్రల్ డిజైనింగ్ ఆర్గ నైజేషన్ బృందం పేర్కొంది. సీఈ విజయ భాస్కర్ నేతృత్వంలో సోమవారం డ్యామ్ పరిశీలన అనంతరం సీడీవో ఎస్ఈ శివ ప్రసాద్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. డ్యామ్ భద్రతకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచించిన ప్రొటెక్షన్ పనుల్లో డీజైనింగ్ లోపాలను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. ప్లంజిపూల్ సమస్య అనేది ఎప్పటినుంచో ఉందన్నారు. దానివల్ల డ్యాం పునాదులకు ప్రమాదం తలెత్తకుండా తాత్కాలికంగా సిలిండర్లను అమర్చారు. అయితే అందులో తాత్కాలికంగా 12 సిలిండర్లు దాకా దెబ్బతిన్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్లంజి పూల్ సమస్యపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయటానికి పూణే వారు అండర్ వాటర్ వీడియోగ్రఫీ చేపడ తారు. ఈలోగా డ్యాం పునాదులకు ఎలాంటి ముప్పు లేకుండా సిలిండర్లను రీప్లేస్ చేయడం జరుగుతుందన్నారు. ముందుగా ఈ పనులు చేపట్టాలంటే

మిగతా 2లో

సమస్యల పరిష్కార సమాచారానికి

# 1100లో సంప్రదించండి

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులు స్వీకరించిన కలెక్టర్



సమస్యలను గురించి తెలుసుకుంటున్న కలెక్టర్ రాజకుమారి

నారా లోకేష్‌ను విమర్శించే స్థాయి

# వైసీపీ నాయకులకు లేదు

టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి


మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను విమర్శించే స్థాయి వైసిపి నాయకులకు లేదని టిడిపి కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో

మిగతా 2లో

రెడ్‌బుక్ రాజ్యాంగంలో

# రక్షణ లేకుండా పోయింది

వైసీపీ రాష్ట్ర మహిళా జోనల్ ప్రెసిడెంట్ గాజుల శ్వేత



నిరసన చేస్తున్న వైసిపి మహిళా నాయకురాళ్లు

# రమణీయం..కమనీయం కోసిగయ్య రథోత్సవం

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో వెలసిన శ్రీకోసిగయ్య (ఆంజనేయస్వామి) రథోత్సవం రమణీయంగా, కన్నుల పండుగగా సోమవారం జరిగింది. ఈ రథోత్సవం సందర్భంగా మూడురోజుల పాటు కోసిగయ్య దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రథోత్సవం జరిగే రోజున కోసిగి దొరల వంశీకులు అయిన మురళీకృష్ణంరాజ్‌దొర, శ్రీనివాస్‌రాజ్‌దొర నివాసం నుండి కుంభాభిషేకంతో మేళతాళాలతో వచ్చి రథోత్సవానికి పూజలు నిర్వహిస్తారు. అనంతరం అశేష జనవాహిని మధ్య రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈరథోత్సవానికి

మిగతా 2లో

- ఆకట్టుకున్న డ్రోన్ పూలవర్షం
- రథోత్సవాన్ని దర్శించుకున్న నూతన వధూవరులు
- రథోత్సవం ముందు టీడీపీ,వైసీపీ మధ్య తోపుసులాట

కన్నులపండుగగా కోసిగయ్య రథోత్సవం


# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్-2025 అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. జిల్లాలో 52 సెంటర్లలో పరీక్షలు ఉదయం 9నుండి 12గంటల వరకు, ద్వితీయ సంవత్సరం మధ్యాహ్నం 2.30నుంచి 5.30గంటల వరకు జరిగాయి. ఇందులో మొదటి సంవత్సరం 3,842 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 3,660మంది పరీక్షలకు హాజరు కాగా 182మంది గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 660మందికి గాను 601మంది విద్యార్థులు హాజరు కాగా 59మంది గైర్హాజ రయ్యారు. మొదటి, ద్వితీయ సంవత్సరంలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని ఆర్ఐఓ గురువయ్య శెట్టి తెలిపారు. పరీక్ష సెంటర్ల వద్ద 144సెక్షన్ అమలు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు మంచినీరు, విద్యుత్‌తో పాటు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.



పరీక్షలు రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు

## శ్రీశైలం డ్యామ్ భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేదు

(మొదటి పేజి తరువాయి)

అప్రోచ్ రోడ్డు అవసరం ఉంటుందని,దాన్ని డిజైనింగ్ ను త్వరగా రూపొందించి కర్నూల్ చీఫ్ ఇంజనీర్ కు అందజేస్తామన్నారు.ఆ దిశగా అది త్వరలోనే పనులు చేపట్టే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.అంతకంటే ముందు వారు ప్లంజిపూల్,గేట్ల ఆపరేషన్, నీటి నిల్వల వివరాలు,రక్షణ చర్యల పనులు తదితర అంశాలపై డ్యామ్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి,ఈఈ వేణుగోపాల్ రెడ్డి,పలువురు ఇంజనీర్లు ఉన్నారు.

## నారా లోకేష్‌ను విమర్శించే స్థాయి వైసిపి నాయకులకు లేదు

(మొదటి పేజి తరువాయి)

ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి నారా లోకేష్‌పైన రెడ్ బుక్ గురించి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. 2019లో వైసిపికి 151స్థానాలు ఇచ్చి అధికారం అప్పగిస్తే జగన్‌మోహన్‌రెడ్డి అప్రజాస్వామిక పాలన సాగించిన విషయాన్ని విస్మరించవద్దని గుర్తు చేశారు. ఆనాడు వైసిపి అమలు చేసిన రాజారెడ్డి రాజ్యాంగంతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని విమర్శించారు. అలాంటి తరుణంలో ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేసి ప్రజానీకానికి భరోసా ఇచ్చారన్నారు. రెడ్‌బుక్ అంటూ వైసిపి నాయకులు గగ్గోలు చేయాల్సిన అవసరం లేదని మీకెందుకు అంత భయం అని ప్రశ్నించారు. వైసిపి నాయకులు లోకేష్‌పై అనవసరమైన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేశ్వరరావు యాదవ్, తిరుపాల్, సత్రం రామకృష్ణుడు, జేమ్స్, బజారన్న తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ బుక్ రాజ్యాంగంలో రక్షణ లేకుండా పోయింది

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తప్పులను సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారికి రెడ్ బుక్ రాజ్యాంగంలో రక్షణ లేకుండా పోయిందని వైసిపి రాష్ట్ర మహిళా జోనల్ ప్రెసిడెంట్ గాజుల శ్వేత, కార్యదర్శి నాగవేణిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురా లు శశికళ, రాష్ట్ర నాయకురాలు భారతి, టౌన్ అధ్యక్షురాలు మంగమ్మ, 4వ వార్డు కార్పొరేటర్ పర్వీన్‌లు అన్నారు. సోమవారం ఎస్‌వి కాంప్లెక్స్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహం వద్ద వైసిపి మహిళా నాయకురాళ్లు నోటికి నల్ల గుడ్డను కట్టుకుని నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి విడదల రజని విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుని వైసిపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పోలీసులను ప్రశ్నిస్తే మహిళ అని చూడకుండ దాడి చేస్తారా..చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే రౌడీల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వైసిపి నాయకుల మీద కక్షసాధింపులకు పాల్పడేందుకే టిడిపి ఎమ్మెల్యే సిఐ సుబ్బరాయుడుని నియమించుకున్నారని అన్నారు. మాజీ మంత్రి విడదల రజినిపై పోలీసుల దౌర్జన్యం దారుణమన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి



షాషావలిని సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని డాక్టర్ సుజాత పిలుపు నిచ్చారు. భారత్ , పాకిస్తాన్ మధ్య యుద్ధం జరుగుతున్న తరుణంలో రక్తం ఎంతో అవసరమని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూపు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని డిప్యూటీ ఎంపీడీఒ సతీష్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ భారత్ పాక్ యుద్ధ సమయంలో సైనికులకు రక్తం అవసరం అవుతుందని కావున రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా యువకులు పాల్గొని రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ రక్తదాన కార్యక్రమానికి సహకరించిన ఫ్రెండ్స్ బ్లడ్‌గ్రూప్ ప్రతినిధి షాషావలికి వారి సభ్యులకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, మౌలా, కిశోర్, ఇంతియాజ్, మణి, పుల్లయ్య, అస్లాం, షేక్షావలి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మఠం పీఠాధిపతి పట్టాభిషేక మహోత్సవం

(మొదటి పేజి తరువాయి)

పూజలు చేశారు. దేశంలో కొనసాగుతున్న యుద్ధ వాతావరణ దృష్ట్యా శ్రీ మఠంలో మృత్యుంజయ ఆయుష్య మార్కండేయ మొదలగు ప్రత్యేక హోమం నిర్వహించారు. దేశ క్షేమం కోసం ఈ హోమాలు నిర్వహించారు. అలాగే భారత సైనికులు భారతదేశ పౌరుల శ్రేయస్సు కోసం భగవంతుని ఆశీర్వాదాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ మఠం పీఠాధిపతి దివ్య సందేశాన్ని ఇచ్చారు. జాతీయ సంక్షోభాన్ని పరిగణలోకి తీసుకుంటే సాంప్రదాయ, అవసరమైన మత పరమైన ఆచారాలకు మినహా ఏటువంటి వేడుక కార్యక్రమాలు నిర్వహించబడవని ప్రకటించారు. అలాగే ప్రముఖులు భక్తులు, మఠం సిబ్బంది పీఠాధిపతిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కన్నడ నటుడు, ప్రజాకీయ పార్టీ అధ్యక్షుడు ఉపేంద్ర కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మఠం పీఠాధిపతి ఉపేంద్రను ఫలమంత్రాక్షిలిచ్చి మఠం మేనేజర్ వెంకటేష్ జోషి సురేష్ కోనార్ ఏఅర్ఓ ఐపి నరసింహా అసిస్టెంట్ ఏఆర్ఓ వ్యాసరాచార్, శ్రీ పాదాచార్, అనంతస్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న మఠం పీఠాధిపతి

# సమస్యలపై పరిష్కార సమాచారానికి 1100లో సంప్రదించండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల సమాచారాన్ని మీకోసం వెబ్‌సైట్‌లో అర్జీదారులు సమస్యకు చెందిన పరిస్థితులను తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తుదారులు అర్జీల నమోదు, ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని కూడా తెలుసుకొనేందుకు 1100నెంబర్‌ను సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్‌లో అధికారులకు ఇవ్వాలని సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే మాత్రమే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావాలని కలెక్టర విజ్ఞప్తి చేశారు. గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా మన మిత్ర క్యాంపెయిన్ కు సంబంధించి ఇంకా 4 శాతం పెండింగ్ ఉందని అందులో ఆళ్ళగడ్డ, నందికొట్కూరు, పగిడ్యాల, డోన్, తదితర మండలాల్లో వెరసి మొత్తం 26,052 పెండింగ్ ఉన్నాయన్నారు. ఇంకా 203 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

# రమణీయం..కమనీయం కోసిగయ్య రథోత్సవం

(మొదటి పేజి తరువాయి)



రథోత్సవంలో పాల్గొన్న వైకాపా నాయకులు

తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, తిక్కారెడ్డి తమ్ముడు శ్రీనివాసరెడ్డి, మురళీరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**రథోత్సవంలో తోపులాట:** రథోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, తిక్కారెడ్డి తమ్ముడు శ్రీనివాసరెడ్డి రథోత్సవం దగ్గరకు రెండు వర్గాలు చేరుకోవడంతో టెంకాయ కొట్టే విషయంలో రెండు వర్గాల మధ్య కొంతసేపు తోపులాట జరిగింది. టెంకాయ మేము కొట్టాలి..లేదు మేమే కొట్టాలి.. అంటూ ఒకరికొకరు తోసుకుంటు రథం దగ్గర దాదాపుగా 30నిమిషాలు తోపులాటను గమనించిన పోలీసులు ఇరువర్గాలపై లాఠీచార్జ్ చేయడంతో కొంత ఉద్రిక్త వాతావరణం తగ్గిపోయింది.

**ఆకట్టుకున్న డ్రోన్ పూలవర్షం:** రథోత్సవంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం రథోత్సవంపై పూలవర్షం కురిపించడంతో భక్తులకు సంతోషంగా కేకలువేసి హర్షం వ్యక్తంచేశారు. ఈఓ దినేష్ ఆధ్వర్యంలో డ్రోన్‌లతో ఈపూల వర్షంను చేపట్టడంతో భక్తులు సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఈ రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా యస్ఐ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# దొంగతనం కేసులో ముద్దాయి అరెస్టు

**:- 13తులాల బంగారు, 6తులాల వెండి స్వాధీనం**






ముద్దాయి అరెస్టు చూపుతున్న డీఎస్పీ స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** దొంగతనం కేసులో కోడుమూరుకు చెందిన ముద్దాయి షేక్ అబ్దుల్ కలాం అలి యాస్ మచ్చ ను అరెస్టు చేసినట్లు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక డిఎస్పీ కార్యాల యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో డిఎస్పీ బాబు ప్రసాద్ మాట్లాడుతూ కర్నూలు మండలం కొంతలపాడు గ్రామం నందు ఈ నెల 7వ తేదీన కురువ శ్రీనివాసులు ఉదయం తన ఇంటికి తాళం వేసుకుని కుటుంబంతో తన పిన్ని ఊరు ముచ్చోని పల్లె గ్రామంలో దేవరకు వెళ్లాడు. అదేరోజు మధ్యాహ్నం 1.30గంటలకు తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు తె రిచి ఉండగా ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగిందని గుర్తించాడు. బీరువాలో ఉన్న బట్టలు కూడా చిందర బందరగా పడి ఉండడంతో బీరువాలో ఉన్న 13తులాల బంగారు ఆభరణాలు, 6తులాల వెండి కనబడకపోవడంతో వెం టనే తాలుక పోలీసులకు ఫిర్యాదు చేశాడని తెలిపారు. కురువ శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతి తక్కువ సమయంలో సిఐ శ్రీధర్ కేసును చేధించారు. సోమవారం ముద్దాయి షేక్ అబ్దుల్ కలాం మునగాలపాడు గ్రామ శివారులోని తిప్పమ్మ కొట్టం వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయి వద్ద నుండి రూ.7లక్షల50వేలు విలువ చేసే బంగా రు, వెండి ఆభర ణాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపా రు. ఈ కేసులో ముద్దాయిని పట్టుకున్నందుకు సిఐ శ్రీధర్, ఎస్ఐ రామాంజనేయులు, కానిస్టేబుళ్లను డిఎస్పీ అభినందించారు.సిఐ శ్రీధర్‌తో పాటు ఎస్ఐ రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు మేనేజర్‌కు
# సత్కారం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె యూనియన్ బ్యాంకు మేనేజర్‌గా పని చేస్తున్న విజయ్ కుమార్ బదిలీపై వెళ్లగా బనగానపల్లె యూనియన్ బ్యాంకు సిబ్బంది మాట్లాడుతూ విజయ్ కుమార్ ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించారని వారి సేవలను కొనియాడి వారికి శాల్వకప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగేంద్రబాబు, ఫీల్డ్ ఆఫీసర్ ప్రాచి, బాంకు సిబ్బంది దస్తగిరి, సురేష్, మధు, వినయ్, శ్రీకాంత్, సత్తార్ బాష, గోల్డ్ అప్రైజర్ శ్రీకాంత్, హుసేన్, ఖాజావలి, బిజినెస్ కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.



మేజర్ విజయ్ కుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

సూర్య



# ఏఏ ఆసుపత్రి యాజమాన్యం పై చీటింగ్ కేసు నమోదు చేయాలి




నిరసన చేస్తున్న బాధితులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కర్నూలు నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఏఏ ఆసుపత్రి యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలని ఏఏ ఆసుపత్రి మాజీ వైద్యులు రాఘవ, హితేష్ కుమార్, అనిల్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఆసుపత్రి వద్ద బాధితులతో కలిసి తమకు అందాల్సిన జీతభత్యాలు ఇవ్వాలని నిలదీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో అజిత్ కుమార్ చౌదరి, వంశీలత అనే వారు ఏఏ ఆసుపత్రి ప్రారంభించారన్నారు. ఇందులో పనిచేసేందుకు వైద్యులను, నర్సింగ్ సిబ్బంది, క్లీనింగ్ సిబ్బంది, కేర్ టేకర్ సెక్యూరిటీ మార్కెటింగ్‌ల కొరకు సుమారు 60మంది సిబ్బందిని నియమించుకున్నారని బాధితులు తెలిపారు. అయితే పనిచేసిన తమకు జీతాలు చెల్లించకపోగా కాలయాపన చేస్తూ సంవత్సరం కాలంపాటు చాకిరీ చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే అప్పట్లో జీతాల కోసం ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహిస్తే 4వ పట్టణ స్టేషన్‌లో ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేశారని అయితే వీలైనంత త్వరలో జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా రాసిఇచ్చారని బాధితులు తెలిపారు. అయితే ఇప్పటి వరకు తమ జీతాలు చెల్లించలేదని తమ ఫోన్‌లను సైతం లిఫ్ట్ చేయకుండ దాట వేస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు.

# టీడీపీ ప్రభత్వ హయామంలో దేవరగట్టులో అభివృద్ధి పనులు

- తండ్రి ముద్దబసవనగౌడ బాటలో తనయుడు ఇన్‌ఛార్జీ వీరభద్రగౌడ
- టీడీపీ బూత్ కమిటీ సభ్యులు రాంపురం సదాశివ



రాంపురం సదాశివ

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం ప్రసిద్ధ శైవ క్షేత్రం దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి దేవాలయంతో పాటు పరిసర ప్రాంతాలల్లో అభివృద్ధి పనులు జరగుతున్నాయంటే అది టీడీపీ ప్రభుత్వ హయామంలోనే అని నెరణికి గ్రామ టీడీపీ బూత్ కమిటి సభ్యులు రాంపురం సదాశివ అన్నారు. సోమవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతు దేవరగట్టుకు వెళ్లే ప్రధాన దారి ద్వార కొత్తపేట ,నెరణికి తాండ,నెరణికి గ్రామ ప్రజలే కాకుండా మండలంలోని,కర్ణాటక ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు ప్రతి ఆదివారం,అమావాస్య పర్వదినం,విజయదశమి రోజున రాకపోకాలను సాగిస్తున్నారు.రస్తా అధ్వాన్నంగా మారడంతో టీడీపీ తాలూకా ఇన్‌చార్జీ వీరభద్రగౌడ ఆధ్వరంలో షేక్‌బురాన్ దర్గా నుండి ఎన్‌ఆర్‌జిఎస్ గ్రాంట్ ద్వార రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం జరగిందన్నారు.ఆదే రస్తాకు దేవరగట్టు వరకు ఒక కోటి రూపాయలతో సీసీ రోడ్డును నిర్మాణానికి నిధులు మంజూరైయ్యాయన్నారు. ఆదేవిధంగా బిళేహాళ్ గ్రాస్ నుండి దేవరగట్టుకు ప్రధాన రస్తాకు రూ.3.80 కోట్లు వరకు నిధులు మంజూరైయ్యయని త్వరలో టెండర్ జరుగుతాయన్నారు.ఆదేవిధంగా నెరణికి గ్రామంలో ప్రధాన రెండు రోడ్డు మార్గంకు ఒక కోటి రూపాయిలు నిధులు మంజూరైయ్యాని త్వరలో పనులు జరగుతాయన్నారు.ప్రధానంగా దేవరగట్టుకు వీరభద్రగౌడ తండ్రి దివంగత టీడీపీ నేత,మాజీ దేవరగట్టు ఛైర్మన్,మాజీ శ్రీశైలం బోర్డు కమిటి డైరెక్టర్ బి.ముద్దబసవనగౌడ తన హయామంలో ఎనలేని అభివృద్ధి పనులు చేశారన్నారు.దేవరగట్టు దేవాలయంకు వెళ్లే కొండ మార్గంకు దాతుల సహకారంతో మెట్లను నిర్మించారన్నారు.గట్టు మార్గంలో ఆక్కడక్కడ సీసీ రోడ్డును నిర్మించారన్నారు.భక్తుల సౌకర్యార్థకంగా వసతి భవనాలు,వాటర్ ట్యాంక్‌ను నిర్మించారన్నారు.ఇలా టీడీపీ ప్రభుత్వ హయామంలో తండ్రితో పాటు కొడుకు కూడా బాటలో నడుస్తూ దేవరగట్టును అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వ హయామంలో దేవరగట్టులో ఎక్కడ అభివృద్ధి పనులు జరగలేదన్నారు.ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వంలోజరగుతున్నా పనులు చూసి ప్రజలు,భక్తులు ధన్యావాదాలు చెబుతున్నారని సదాశివ తెలిపారు.

# పన్నులు చెల్లించకుండా వాహనాలు నడిపితే చర్యలు

**డోన్ ఎంవిఐ టి.క్రాంతికుమార్**




ఛత్తీస్‌ఘడ్ మినీవ్యాన్‌కు జరిమాన విధిస్తున్న ఎంవిఐ టి.క్రాంతికుమార్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** పన్నులు చెల్లించకుండా వాహనాలను నడిపితే అటువంటి యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని డోన్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ టి.క్రాంతికుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారం వాహనాల తనిఖీ చేపట్టి డోన్ ఎంవిఐ టి.క్రాంతికుమార్ తనిఖీలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రోడ్డు టాక్స్ చెల్లించకుండా హైదరాబాద్ నుండి మైసూర్‌కు వెళ్తున్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన మినీ వ్యాన్‌కు రూ.61,410లు జరిమాన విధించినట్లు ఎంవిఐ టి.క్రాంతికుమార్ తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన గూడ్స్ వెహికల్‌కు 11,900లు, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన ఆరు అధిక లోడుతో పట్టుబడిన లారీలకు రూ.3,24,000లు జరిమానాలు విధించామన్నారు. ఈ వాహనాల తనిఖీలలో మొత్తం రూ.3,97,310లు జరిమానాలు వేశామన్నారు.

# యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా శైలేంద్ర



**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** వెల్దుర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా శైలేంద్ర సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కర్నూలు నుండి బదిలీపై వెల్దుర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ వినియోగద రులకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామని, బ్యాంక్ ద్వారా అందించే సేవలను యూనియన్ బ్యాంక్ ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే బ్యాంక్ ద్వారా తీసుకున్నరుణాలను సకాలంలో చెల్లించి బ్యాంక్ పురోభివృద్ధికి ఖాతాదారులు సహకరించాలని కోరారు.

# వడదెబ్బతో ఈరన్న మృతి



మరణించిన ఈరన్న

**ఆలూరు, మేజర్ న్యూస్ :** ఆలూరు మండలంలో అరికెర,తాండా,నెరణికి,కరడి గుడ్డం,ముద్దన గేరిగ్రా మాలకు ఔట్ సోర్సింగ్ ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్న ఈరన్నకు విధుల్లో ఉండగా వడదెబ్బ సోకి సృహతప్పి పడిపోయారు. చుట్టుపక్కల వారు ఆసు పత్రికి తరలించగా అప్పటికే వైద్యులు మృతి చెంది నట్లు తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం.మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు, యూనియన్ సభ్యులు డిమాండ్ చేశారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



విద్యార్థులకు బిస్కెట్లు అందచేసిన దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని లైబ్రేరియన్ బాషా, డిప్యూటీ లైబ్రేరియన్ వి పెద్దక్క, రిటైర్డ్ ఉద్యోగి గోపాలకృష్ణలు అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు వేసవి శిక్షణ తరగతులలో భాగంగా సోమవారం విద్యార్థులచే కథల పుస్తకాలు చదివించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో దొరికే పుస్తకాలు చదివి విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు సులభశైలిలో గణితం బోధించారు. యం నాగరాజు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు అడుగుతూ జవాబులు రాబట్టారు. విద్యార్థులు పాఠశాల నందు క్రమశిక్షణ కలిగి బాగా చదువుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లెక్చరర్ హనుమంతప్ప, రవికిరణ్ రెడ్డి, అసిస్టెంట్ లైబ్రేరియన్ గోవిందరెడ్డిలు పాల్గొన్నారు.

# అందుబాటులో ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులు

**– కౌలు గుర్తింపు కార్డు పొందండి – మండల వ్యవసాయ అధికారి**

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమంను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, ఎంపీడీఓ మధుసుధన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పథకాలకు కౌలు గుర్తింపు కార్డు తప్పనిసరి అన్నారు. కౌలు రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి గుర్తింపు కార్డు పొందాలని తెలిపారు. మండలంలోని గుంతకందాల రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన కూరగాయలు, తదితర ఉత్పత్తులు వినియోగానికి అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రసాయన రహిత ఆహారం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఈఓఆర్‌డి మురారీ, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఏపీఎం నాగజ్యోతి, ఐసిడిఎస్ సిడిపిఓ కోమల, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జనార్ధన్, శ్రీనివాసులు, శివమ్మ, రామయ్య, తులసమ్మ, తదితరులు పాల్గొన్నారు.



రైతులు సాగు చేసిన కూరగాయలు, ఉత్పత్తులు

# సబ్సిడీతో రైతులకు రసాయన మందులు పంపిణీ



రైతులు సబ్సిడీ రసాయన మందులు పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారిని

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** ఆహార మరియు పోషణ భద్రత పథకం కింద రైతులకు 50% సబ్సిడీతో రసాయన మందులు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారిని స్వాతి తెలిపారు. సోమవారం స్థానిక బండి ఆత్మకూరు రైతు సేవ కేంద్రం నందు రైతులకు రసాయన మందులు అందజేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాధికారిని స్వాతి మాట్లాడుతూ మండలంలోని బండి ఆత్మకూరు, యర్రగుంట్ల భోజనం గ్రామాలలో మొక్కజొన్న జొన్న మినుము పంటలు వేసిన రైతులకు 50% సబ్సిడీతో కూడిన రసాయనిక ఎరువులు పురుగుల మందులు మరియు గడ్డి మందులు పంపిణీ చేశారు.ప్రభుత్వం చేపట్టిన మట్టి నమూనాల పరీక్షలు మొదలవుతున్నయని, ఆసక్తిగల రైతులు ఎవరైనా సంబంధిత గ్రామాలలో రైతు సేవ కేంద్రలలో నమోదు చేసుకోవాలని , నమూనా తీసి పరీక్షకు పంపించడం జరుగుతుంది అన్నారు. తర్వాత భూసార పరీక్ష కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశవాళీ వరి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విఆర్వోలతో కౌలు కార్డు జారీ విధానంపై పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వివఓ ఆయేషా,రైతులు పాల్గొన్నారు.

# నామమాత్రంగా ప్రజావేదిక

- ఉ.11.00 గంటల వరకు ఖాళీ కుర్చీల దర్శనం
- హాజరు కాని ప్రభుత్వ శాఖల అధికారులు
- సమయపాలన పాటించని ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది



చాగలమర్రిలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ప్రజావేదిక కార్యక్రమంలో దర్శనం ఇస్తున్న ఖాళీ కుర్చీలు.




చాగలమర్రి ఎంపీడిఓ కార్యాలయంలో సిబ్బంది ఏవ్వరు లేని దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి ఎంపీడిఓ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్న ప్రజావేదిక కార్యక్రమంలో ఉదయం 11.00 గంటలైన ఖాళీ కుర్చీలే దర్శనం ఇవ్వడం గమనార్హం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో కూడా ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. అయితే సోమవారం నిర్వహించిన ప్రజావేదికలో ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్, మండల వ్యవసాయాధికారి రంగనేతాజి, తహశీల్దార్ రవికుమార్లు మాత్రమే హాజరయ్యారు. మిగతా ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు మాత్రం గైర్హాజరయ్యారు. ఎంపీడిఓ కార్యాలయంలో కూడా సిబ్బంది ఏవ్వరు రాకపోవడంతో ఖాళీగా ఉన్న సీట్లు దర్శన మిస్తున్నాయి. అంటే విరికి ప్రజా సమస్యలు పట్టలేదా? లేక వీరిపై ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రజా వేదిక ప్రారంభమైనప్పటి నుండి ప్రజలు ఏన్ని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకోచ్చారు. వాటిలో ఏన్ని సమస్యలు పరిష్కారమయ్యాయనే ప్రశ్న తలెతుతుంది. రేషన్కారులో తోలగింపులు చేరులు కొత్త రేషన్ కార్డల మంజూరు, చిన్నారులకు ఆధార్ కార్డుల జారీ, పేరు, అడ్రసు, ఫోటోల మార్పు తదితర పనుల కోసం నిత్యం ప్రజలు ఏ సచి వాలయానికి వెళ్ళాలి, ఆ వార్డులకు సంబంధిత అధికారి, ఉద్యోగి ఏవరో తెలియక సతమత మౌతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించండి

**ఎఫ్ డి పి నోడల్ ఆఫీసర్ డా.జగదీష్ చంద్ర రెడ్డి**



మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్ చంద్రరెడ్డి

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం ఎండలు 40డిగ్రీల వరకు ఉండని పిల్లలు, 60ఏళ్ల పైబడిన వారితో పాటు ఎక్కువగా ఎండలో పనిచేసే వారు, అధిక శారీరక శ్రమచేసే వారు, గుండె లేదా ఊపిరితిత్తుల వ్యాధులతో బాదపడుతున్న రోగులు, మద్యం సేవించే వారు వడదెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలని ఎఫ్ డి పి నోడల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్ చంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ఏ కోడూరు గ్రామంలో జరుగుతున్న ఎఫ్ డి పి కార్యక్రమంలో పాల్గొన్నారు.వడదె బ్బ సోకిన వ్యక్తికి కండరాల తిమ్మిరి, ఎక్కు వగా చెమట పట్టడం, బలహీనత, తలనొప్పి, వికారం, వాంతి, అధికంగా గుండె కొట్టుకోవడం, పాలలి పోయిన చర్మం, మానసిక ప్రవర్తన మారిపోవడం తదితర లక్షణాలు ఉంటాయన్నారు.ఈ లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే రోగిని ఆసుపత్రికి తీసుకురావాలన్నారు.అనంతరం రోగులకు పరిశీలించి మందులు అందజేశారు.

**సెలవులో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు** : బండి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు సెలవులపై ఉండటం తో మరో వైద్యురాలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండడంతో ఏ కోడూరు లో జరిగిన ఎఫ్ డి పి కార్యక్రమంలో డాక్టర్లు లేకుండానే ఏఎన్ఎం రోగులకు వైద్య సేవలు అందజేస్తున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్ చంద్రరెడ్డి తానే స్వయంగా ఎఫ్ డి పి కార్యక్రమంలో పాల్గొని రోగులకు వైద్య సేవలు అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు సెలవుల్లో ఉన్న విషయం తమకు తెలియదని ఆయన తెలపడం విశేషం.

## చీటిల పేరుతో మోసం చేసిన స్టాఫ్ నర్సు పై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు, మేజర్న్యూస్ ప్రతినిధి :** చీటీల పేరుతో తనను మోసం చేసిన స్టాఫ్ నర్సు పద్మావతమ్మపై చర్యలు తీసుకోవాలని కర్నూలు సర్వజన వైద్యశాల మాజీ హెడ్ నర్సు బి నాగమ్మ జిల్లా కలెక్టర్ను కోరారు. సోమవారం ఆమె స్పందన కార్యక్రమంలో జెసి డాక్టర్ బి నవ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు జిజిహెచ్లో స్టాఫ్ నర్సు పద్మావతమ్మ తాను కలిసి ఉద్యోగం చేశామని ఆ సందర్భంలో ఆమె తాను చీటీలు నడుపుతున్నానని చెప్పి నాతో రూ.5లక్షల చీటీలు సుమారు రూ.32లక్షల మేర వేయించి మోసం చేసిందని చీటీ డబ్బులు చెల్లించాలని కోరినా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. తన కష్టార్జితాన్నంత తీసుకుని మోసం చేసిన స్టాఫ్ నర్సుపై చర్యలు తీసుకుని తన డబ్బులను ఇప్పించాలని ఆమె కోరారు.

## నేడు జాతీయ స్థాయి బండలాగుడు పోటీలు

**ఓర్వకల్లు, మేజర్న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో ఏబీఎం చర్చి ప్రతిష్టలో భాగంగా జాతీయ స్థాయి బండలాగుడు ఎద్దుల పోటీలు నేటి నుండి ప్రారంభమవుతాయని నిర్వాహకులు ఎస్ నాగరాజు, కె రామకృష్ణ, పి ఇమ్మానియేల్, ఎస్ సురేష్, జె నాగరాజు, సునీల్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామంలో మంగళవారం ఉదయం 7గంటలకు ఈ బండలాగుడు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఈ పోటీలకు మొదటి బహుమతి మాజీ సర్పంచ్ ఎస్ చెన్నారెడ్డి రూ.60వేలు, రెండో బహుమతి గౌండ పెద్ద రాముడు రూ.40వేలు, మూడో బహుమతి గ్రామ సర్పంచ్ గజ్జి బ్రహ్మయ్య, బోరెల్లి శ్రీనివాసులు రూ.30వేలు, నాల్గో బహుమతి సన్యాసి అన్నయ్యలు రూ.25వేలు అందచేస్తున్నారని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే ప్రతి జట్టుకు కన్సోలేషన్ బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. మాజీ సర్పంచ్ ఎస్ చెన్నారెడ్డి ఆద్వర్యంలో భోజన వసతి సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# నర్సులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి

**– సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు**




మాట్లాడుతున్న సూపరింటెండెంట్, ఎమ్మెల్యే

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** ఆసుపత్రి నందు డాక్టర్లతో పాటు నర్సులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్ నందు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరం గంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. అనంతరం ఫ్లోరెన్స్ నైటింగేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ఆసుపత్రి నందు రోగులు చికిత్స చేయండి అని చేరిన నాటి నుండి వారు కోలుకొని తిరిగి వేళ్లే వరకు నర్సులు వెన్నంటే ఉండి సేవలు చేస్తారన్నారు. అనుక్షణం నర్సు, సిస్టర్ అంటూ పిలిచినా విసుగు చెందకుండ వస్తుంటారన్నారు. ఈ కష్టకాలంలో సేవలు అందిస్తున్న ప్రతిఒక్క నర్సుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా శ్రీరాములు, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2 విమలమ్మ, ఏపి ఎన్జీఓ ప్రెసిడెంట్ సిహెచ్ వెంగల్రెడ్డి, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో నుంచి కిందపడి యువకుడు మృతి

**వెలుగోడు, మేజర్న్యూస్ :** మండలంలోని రేగడగూడూరు గ్రామానికి చెందిన చాబోలు శేఖర్ కుమారుడు చాబోలు వంశీ (20) అనే యువకుడు రేగడగూడూరు నుంచి వెలుగోడుకు ఆటోలో వెనుక వైపు కూర్చుని వస్తుండగా అబ్దుల్లాపురం గ్రామం మెట్ట వద్దకు చేరుకోగా ఆటో నుంచి కిందపడి తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన వంశీ

## స్వయం ఉపాధితోనే ఆర్థిక భరోసా




కుట్టు మిషన్ ప్రారంభిస్తున్న ఫయాజ్

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** స్వయం ఉపాధితోనే ప్రతి ఒక్కరికి ఆర్థిక భరోసా ఏర్పడుతుందని టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండీ ఫయాజ్ అన్నారు. బీసీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ హైస్కూల్ నందు సోమవారం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ (టైలరింగ్) కార్యక్రమాన్ని ఎన్ఎండీ ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ కుట్టు మిషన్ నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశం లభిస్తుందని, స్త్రీలకు ఎంతో ఆర్థికంగా అవసరం ఉంటుందని అన్నారు. ఈ ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమంలో ఆసక్తి ఉన్న మహిళలు పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. 90 రోజుల శిక్షణా కార్యక్రమం ఉం టుందని అన్నారు. శిక్షణలో 80 శాతం హాజరు ఉన్న వారికి ఉచితంగా కుట్టు మిషన్ అం దించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. బీసీ కార్పోరేషన్ ఈడీ జాకీర్హుసేన్, సూపర్ వైజర్ బాలహుసేన్, పాఠశాల హెచ్ఎం అసదుల్లా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రమాద భీమా చెక్కు అందజేత



కుటుంబ సభ్యులకు చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే

**ఓర్వకల్లు, మేజర్న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్త రామస్వామి కుటుంబానికి ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి రూ.5లక్షల ప్రమాద భీమా చెక్కును సోమవారం కుటుంబ సభ్యులకు అందచేశారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, సిఎం చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ల సహకారంతో కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ.5లక్షల ప్రమాద భీమా అందచేయడం జరిగిందని ప్రతి టిడిపి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరోలు సర్పంచ్ రామచంద్రుడు, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోని ప్రాంతీయ పార్టీల నిర్మాణంలో టీడీపీయే అగ్రగామి

- బడుగు బలహీన వర్గాల పార్టీ టీడీపీ
- సిద్ధాంతం, క్రమశిక్షణ లేని పార్టీ వైసీపీ
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**నందికొట్కూరు మేజర్ న్యూస్ :** దేశంలోని ప్రాంతీయ పార్టీల నిర్మాణంలో టీడీపీయే అగ్రగామీ అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిఅన్నారు.సోమవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి స్వగృహంలో నియోజకవర్గ టీడీపీనాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డిమాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుతెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజల ఖ్యాతిని పెంచారని, హైదరాబాద్ నగరంలోని గండిపేటలో ఎన్ టీ ఆర్ టీడీపీ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేసి నిరంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ నిర్మాణంపై శిక్షణఇప్పించేవారని, మీడియాతో, అధికారులతో నాయకులు, కార్యకర్తలు ఎలా మెలగాలన్న వాటిపై కూడా ఎన్ టీ ఆర్, చంద్రబాబులు ప్రత్యేక శిక్షణ ఇప్పించేవారని బైరెడ్డి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీనాయకులు, కార్యకర్తలను క్రమశిక్షణ గల సైనికులుగా తీర్చిదిదారని అన్నారు.అందువల్లే ఎన్నో ఒడుదుడుకులు ఎదురైనా43 ఏళ్లుగా తెలుగుదేశం నిలబడి ప్రజలకు, దేశానికి సేవలందిస్తుందన్నారు. సిద్ధాంతం, క్రమశిక్షణ లేని వైసీపీ పార్టీపాలనలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, అక్రమ కేసులు పెట్టినా భయపడకుండా నిలబడి ఏడాది క్రితంజరిగిన సాధారణ ఎన్నికల్లో టీడీపీ అధికారం వచ్చేందుకు సైనికుల్లా టీడీపీ కార్యకర్తలు పనిచేశారని బైరెడ్డి రాజశేఖరరెడ్డిగుర్తు చేశారు. పార్టీ సభత్వ నమోదు చేయడంలో ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేశారని, వారి కృషి వల్లే ఈరోజు కోటిసభత్వాలకు పైగా నమోదయ్యావని తెలియజేసారు .బాధ్యతగా పనిచేసే వారికీ పదవులు ఇవ్వాలని టీడీపీ అధిష్టానానికి విన్నవిస్తామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, సివిల్ సప్లయ్ రాష్ట్రడైరెక్టర్ మహేష్ నాయుడు, మాజీ జడ్ పి టీ సి తరిగోపుల నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ ( టెలికామ్ సంస్థ ) సలహాకమిటీ సభ్యులు కురువ రమేష్, శ్రీనివాసనాయుడు, భగీరథరెడ్డి, ముచ్చుమర్రి మురళీధర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కౌన్సిలర్చాంద్ బాషా మరియు నందికొట్కూరు, మిడ్తూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లి మండలాలటీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ బ్రాండ్ మొబైల్ స్టోర్‌ను ప్రారంభించిన ఫయాజ్



షో రూమ్‌ను ప్రారంభిస్తున్న ఫయాజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ములాన్‌పేటలో నూతనంగా పొన్నాపురం షమిఉల్లా, బీబీఉల్లా ఏర్పాటు చేసిన నేషనల్ మొబైల్ మల్టీ బ్రాండ్ మొబైల్ స్టోర్‌ను టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండీ ఫరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ ఈ మల్టీ బ్రాండ్ స్టోర్‌లో తక్కువ ధరకే బ్రాండెడ్ మొబైల్స్ లభిస్తాయని అన్నారు. స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా మంచి ఆఫర్లు ఉన్నాయని, నంద్యాల, చుట్ట పక్కల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఫయాజ్‌ను ఘనంగా సత్కరించారు.

# రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ పై చర్యలు తీసుకోండి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ పొల్యూషన్‌తో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల వద్ద ఉన్న రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ, ఏఎంపీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీల పరిసరాలలో వందలాది మంది రైతులు అనేక రకాల పండ్ల తోటలు వేశారని అన్నారు. ఫ్యాక్టరీ పొల్యూషన్‌తో పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. జిల్లా పొల్యూషన్ ఈఈ కిషోర్‌కుమార్‌రెడ్డికి రైతులు ఎన్నిసార్లు మొర్రపెట్టుకున్నా పట్టించుకోలేదని అన్నారు. ఫ్యాక్టరీ యజమానులతో ఈఈ కుమ్మక్కై లక్షలాది రూపాయలు లంచాలు తీసుకొని అన్నదాతలకు మోకాలడ్డు వేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించకుంటే సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.

# ఆటో బోల్తా – వ్యక్తి మృతి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ఆటో బోల్తా పడి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నందవరం మండలం కొత్త కైరవాడి గ్రామానికి చెందిన గొల్ల పవన్(28) ఆటోలో ఉన్న ఐరన్ పైపులు కిందకు పడుతుండడంతో ఒకసారిగా పట్టుకోవడంతో పైపులతోపాటు ఆటో కిందకు వరిగి అతనిపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కన్నుల పండగగా చెన్నకేశవ స్వామి రథోత్సవం

- రథోత్సవానికి హాజరైన మండ్ర, ఎమ్మెల్యే గిత్త జయసూర్య
- పటిష్ట భద్రత కల్పించిన సిఐ సుబ్రహ్మణ్యం





**మిడుతూరు మేజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి రథోత్సవం. కన్నుల పండువగా సాగింది. నలుదిక్కుల జన సందోహంతో.. ఇసుకేస్తే రాలనంతగా... వేలాదిగా తరలివచ్చిన భక్తులు జై చెన్నకేశవా.. జై జై చెన్నకేశవా , గోవింద నామాలు అంటూ... శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్నారు. చెన్నకేశవ స్వామి రథాన్ని లాగారు. చెన్నకేశవ నామ స్మరణతో మిడుతూరు వీధులు పులకించి పోయాయి. రథోత్సవానికి ముందు శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామిని నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ప్రత్యేక పూజలునిర్వహించారు. సాయంత్రం దేవాలయం నుంచి వేలాది మంది భక్తులు మధ్య ఉత్సవ విగ్రహాలను రథం పైకి చేర్చి ఊరేగించారు. మిడుతూరు తహసిల్దార్ కార్యాలయం నుండిప్రధాన రహదారి వరకు రథోత్సవాన్ని భక్తజన సందోహంతో లాగారువివిధ ప్రాంతాల నుంచి దేవాలయ వీధులు వచ్చిన భక్తులతో కిక్కిరిసిపోయాయి. నందికొట్కూరురూరల్ సీఐ సుబ్రహ్మణ్యంఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. రథోత్సవం సందర్భంగ సాయంత్రం ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మండ్రా శివానందరెడ్డిని కాతా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వరకు మేల తాళాలు తో భారీ జన సందేహంతో ఊరేగించారు ఆలయ పూజారులు పూర్ణ కుంభ్మం తో ఆలయ కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్ రెడ్డి ఈవో వెంకటరమణ స్వా గతం పలికారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి సీని యర్ నాయకులుకాతారామచంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు మా ంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, వంగాల శివరా మిరెడ్డి కమతం రాజశేఖర్ రెడ్డి,లాయర్ జాకీర్ హుస్సేన్ తువ్వ రామ నాగేశ్వర్ రెడ్డి యారభమ్ ప్రభాకర్ రెడ్డి, యరభం ప్రమో ద్ రెడ్డి గంగిరెడ్డి గారి శ్రీనాథ్ రెడ్డి తదితర నాయకులు భక్తులుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణలు, భూ కబ్జాల పై సమగ్ర విచారణ చేపట్టాలి



ఆర్డీఓ భరత్ నాయక్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పత్తికొండ, మేజర్‌న్యూస్ :** పత్తికొండ నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల అక్రమణలు, భూకబ్జాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, న్యాయవాది బోయ క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీఓ భరత్ నాయక్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూ లావాదేవీలపై వెంటనే విచారణ చేపట్టాలని పలు సర్వే నంబర్ల పరిధిలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, వాటిపై ప్రజల నుంచి పెద్ద ఎత్తునే ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించడం, ప్రైవేటు భూములకు సంబంధించిన సరిహద్దుల ఉల్లంఘన సంబంధిత ధృవపత్రాల మాయాజాలం వంటి అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయన్నారు. నియోజకవర్గంలో 84/2, 185/1, 185/2, 187/2, 169, 170, 165, 136/2ఏ, 136/2బి, 246/1ఏ, 130, 128/2, 137/2 సర్వే నెంబర్లలో అక్రమాలు భూకబ్జాలు జరిగాయన్నారు. ఈ సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములను కాపాడాలని, ప్రభుత్వ సంపదను రక్షించేందుకు అక్రమాలను సమగ్ర విచారణ జరపాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉధ్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ ఇంచార్జీ బద్రీ, నాయకులు, మొహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్‌కు ఘన నివాళి

- సైనికుల వీర మరణాలు వృధా కావు
- వీర జవాన్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య



వీర జవాన్ మురళీనాయక్ నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గిత్త

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గోపీ కృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీర జవాన్ మురళి నాయక్‌కు నివాళులర్పించే కార్యక్రమానికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా హాజరై వీర జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళిలు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీర జవాన్ మురళీ నాయక్‌కు నివాళులర్పించడం అదృష్టంగా భావిస్తున్నానని, భరత మాత రక్షణ కోసం వీర సైనికులుగా త్యాగాలు చేసిన వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావని, దేశం కోసం ప్రాణాలు అర్పించడం ఒక గొప్ప విషయమని అన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితాండకు చెందిన వీర జవాన్ మురళీ నాయక్ లాంటి వారు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. వీర జవాన్ మురళీ నాయక్‌కు నివాళులర్పించిన వారిలో రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ లక్ష్మినారాయణ, ఎంపీడీవో గోపీకృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్‌నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాగేంద్ర, శెరికల్చర్ విశ్వనాథ్, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, యాదవ కార్పోరేషన్ డైరెక్టర్, టీడీపీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జి గిరీశ్వర్‌రెడ్డి, బీసీ కమిటీ చైర్మన్ పరమేశ్వరరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, నారాయణరెడ్డి, జంగాల పెద్దన్న, రాముడు, రామ్మోహన్‌రెడ్డి, బోరేసాహెబ్, సుధాకర్, రావూఫ్, సర్పంచ్‌లు బాలమద్దిలేటి, బాలయ్య, నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ రవికాంత్, రవికుమార్ యాదవ్, సుబ్బన్న, కృష్ణారెడ్డి, శేఖర్‌గౌడ్, హుసేనయ్య, శ్రీకాంత్,నరసింహా, తదితరులు పాల్గొని వీర జవాన్ మురళీనాయక్‌కు నివాళులర్పించారు.

# నంద్యాల అధ్యాపకునికి కవిరత్న పురస్కారం




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** వివిధ సాహితీ స్వచ్ఛంద సంస్థలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ తెలుగు భాషా వైభవానికి కృషి చేస్తున్న అధ్యాపకులు ఎం .ఎండి రఫీ కి "కవిరత్న" పురస్కారం దక్కింది. "శ్రీశ్రీ కళావేదిక" నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల్లో భాగంగా జాతీయ స్థాయిలో రచన, తెలుగు భాషాభివృద్ధిలో విశిష్ట సేవలందిస్తున్న సాహితీవేత్తలకు సోమవారం ఏలూరు పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణమండపంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పురస్కారాలతో సత్కరించారు. నంద్యాల పట్టణంలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న రఫీ దశాబ్ద కాలంగా వివిధ పత్రికలకు వ్యాసాలు కవితలు రాస్తూ రచయితగా గుర్తింపు పొందారు. రఫీ సాహితీ సేవలను గుర్తించిన శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రసాద్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం కన్వీనర్ కొల్లు రమావతి తదితరులు "కవిరత్న" జాతీయ ప్రతిభా పురస్కారం ప్రదానం చేసి రఫీని జ్ఞాపిక శాలువాతో ఘనంగా సత్కరించారు. పురస్కారం అందుకున్న రఫీని వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులు డాక్టర్ రవీంద్రనాథ్ ,సమ్మద్, డా. హయగ్రీవాచార్యులు, డా.గెలివిసహదేవుడు, డా.రమణమూర్తి ,శ్రీనివాసమూర్తి డా. కిషోర్ కుమార్, ముర్తుజా తదితరులు అభినందించారు.

# అవినీతి కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యకాండ, అవినీతి, మోసం, దుర్మార్గపు చర్యలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వారి చర్యలు తీవ్రంగా ఖండిసుతన్నామని ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని ఎమ్మెల్సీ అన్నారు. వైయస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపుగా సంవత్సర కాలం అయిందనిఅయితే వారు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను, హామీలను సూపర్‌సిక్స్ పథకాలను పక్కకు పెట్టి దౌర్జన్యాలు, దుర్మార్గాలకు తెరతీశారని, రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుచేస్తున్నారని కూటమి ప్రభుత్వ విధానాలను తీవ్రంగా దుయ్యబట్టారు. ఇటీవల మాజీ మంత్రి విడదల రజనిపై సీఐ సుబ్బరాయుడు చేసిన దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి అని కనీస గౌరవం లేకుండా మహిళ అనే మర్యాదలేకుండా దురుసుగా ప్రవర్తించడం దుర్మార్గమైన చర్యలు అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రజల ముందు ఎండగట్టి చర్యలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మాబున్నిసా, వైయస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్, అధికార ప్రతినిధి అమృతరాజ్, మాజీ ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళరెడ్డి, కౌన్సిలర్ కృష్ణమోహన్, వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ, సాయిరాంరెడ్డి, రహంతుల్లా, భాస్కర్‌రెడ్డి, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ ముందు మృతదేహంతో ధర్నా



మృతదేహంతో ధర్నా చేస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణంలోని పార్క్ దగ్గర ఉన్న ఓ పెట్రోల్ బంక్ లో పని చేస్తున్న రాజు (32) గత నెల బంక్‌లోనే పని చేస్తూ బ్రెయిన్ స్ట్రోక్ తో ఒక్కసారి కుప్పకూలిపోయాడు. హుటాహుటిన కర్నూలు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. రాజు 15 రోజులుగా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న పెట్రోల్ బంక్ యాజమాన్యం కనీసం పలకరించకపోలేదని, రాజు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. 16 సంవత్సరాలుగా రాజు పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న కనీసం ఈఎఫ్, పీఎఫ్ లు కూడా ఇవ్వడం లేదన్నారు. పెట్రోల్ బంక్ యాజమాన్యం పెడుతున్న చిత్రహింస తట్టుకోలేక మానసిక ఒత్తిడికి గురయ్యాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. రాజు కుటుంబాన్ని పెట్రోల్ బంక్ యాజమాన్యం ఆదుకోవాలని మృతదేహంతో పెట్రోల్ బంక్ ముందు కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. వీరికి సిపిఐ నాయకులు మద్దతు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజు కు ఐదు సంవత్సరాల బాలుడు ఉండగా భార్య గర్భవతో ఉందని, ఇంటి పెద్ద దిక్కు పోవడంతో వారు అనాధలు అయ్యారని,తక్షణమే రాజు కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# జీతభత్యాల సమస్యలు పరిష్కరించాలి :- ఏపిఎంసిఏ ధర్నా


మానవహారంగా ఏర్పడ్డ దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖలోని ఎన్‌హెచ్‌ఎం కింద సిహెచ్‌ఓలుగా పనిచేస్తున్న తమకు జీతభత్యాలు చెల్లించడం లేదని వెంటనే జీతభత్యాల సమస్యలు పరిష్కరించాలని ఏపిఎంసిఏ ఆద్వర్యంలో సోమవారం ధర్నా చౌక్ నుండి రాజ్‌విహార్ వరకు ర్యాలీగా వెళ్లి రాజ్ విహార్ వద్ద మానవహారంగా ఏర్పడి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిహెచ్‌ఓల జిల్లా ప్రెసిడెంట్ చందన మాట్లాడుతూగత15రోజులుగాధర్నాచౌక్‌లో తాము చేస్తున్న ధర్నాకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోగా తమను నిర్లక్ష్యం చేస్తున్నారని తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ధర్నా కొనసాగించినట్లు తెలిపారు. వీరికి మద్దతుగా ఏఐటియుసి జిల్లా సెక్రటరీ మునెప్ప మద్దతు ప్రకటించి మాట్లాడారు. సిహెచ్‌ఓల సమస్యలు పరిష్కరించకపోగా వారిని భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదని, వైద్య శాఖలో 6సం॥లు దాటినా సిహెచ్‌ఓలను క్రమబద్ధీకరించాలని, ఎన్‌హెచ్‌ఎంలోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి నెల జీతంతో పాటు ఇన్‌సెంటివ్ ఇస్తూ ప్రతి ఏడాది 5శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని, ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్లు నెరవేరేంతవరకు ధర్నా కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్ర ప్రసాద్, వైస్‌ప్రెసిడెంట్ నాగరాజు, ట్రెజరర్ కార్తీక్, జిల్లా సిహెచ్‌ఓలు పాల్గొన్నారు

# 14 నుండి పెండేకల్లు ఆర్‌ఎస్‌లో దస్తగిరి స్వామి ఉరుసు..

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** తుగ్గలి మండలం పెండేకల్ ఆర్‌ఎస్ గ్రామం వెలసిన శ్రీ శ్రీ శ్రీ హజరత్ సయ్యద్ మహబూబ్ సుభాహాని దస్తగిరి స్వామి ఉరుసు ఈనెల 14 నుండి 16 వరకు జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు సోమవారము తెలిపారు. 14 గంధం, 15 ఊరుసు, 16 న జియారత్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమాలకు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదము పొందాలని పెద్దలు తెలిపారు.



# బుద్ధ పౌర్ణమి సందర్భంగా గౌతమ బుద్ధునికి విశేష పూజలు



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మండలం లోని పడకండ్ల గ్రామ సమీపంలోని నరసరావుపేట మిద్దెల వద్ద సోమవారం బుద్ధ పౌర్ణమి సందర్భంగా బౌద్ధారామ సేవా సమితి వారి ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుని విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విగ్రహాన్ని కీ.శే ఎలికంటి రామయ్య వారి కుమారులు స్థాపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురార్జీ నారాయణ, వజ్రాలు, గోపాల్, గ్యాస్ పుల్లయ్య, నాగరాజు, రామకోటి, శ్రీపతి, మార్కండేయ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొలతల ప్రకారమే వేతనం-ఇసి. రంగస్వామి


ఉపాధి శ్రామికులతో మాట్లాడుతున్న ఇసి.రంగస్వామి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం కంబదహాల్ గ్రామంలో సోమవారం ఇసి. రంగస్వామి ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఉపాధి శ్రామికులతో అయన మాట్లాడుతూ కచ్చితమైన కొలతల ప్రకారం పనిచేయాలని అందుకు పనికి తగ్గ వేతనం పొందుకోవాలని సూచించారు. ఉపాధి శ్రామికులు సమయపాలన పాటించడం లేదని, సమయపాలన పాటించాలని సూచించారు. వేసవి దృష్ట పని ప్రదేశంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తాగునీరు అందించాలని,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచి ఎండబారి నుండి కాపాడుకోవాలని సూచించారు.

# కేజీబీవి, రాతన ఆశ్రమ పాఠశాలలో సొల్యూషన్ పిచికారి

**దోమల రాకుండా మందు జాగ్రత్తగా పిచకారి.. మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు.**



**తుగ్గలి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తుగ్గలి కేజీబీవీ, రాతన ఆశ్రమ పాఠశాల ల్లో సోమవారము మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాఠశాలలో ఉన్న రూములన్నిటికీ సొల్యూషన్ పిచికారి చేసినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలకోట నుండి తప్పించుకోవడానికి ఈ సొల్యూషన్ పిచికారి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మలేరియా ఇతర అంత వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్య పాఠశాలల్లో పిచాకారి చేయడం జరిగిందన్నారు. పిచకారి వల్ల దోమలు నుండి తప్పించుకోవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో సుపర్వేజర్ నాగమ్మ, ఆరోగ్య కార్యదర్శి మహాలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానమునకు నూతన ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ విడుదల అయిందని ఆలయ ఈఓ వివిఎల్‌ఎన్ రామానుజన్ తెలిపారు. సోమవారంఈఓవివిఎల్‌ఎన్ రామానుజన్ మాట్లాడుతూ ఆసక్తి గలవారుమే 26వ తేదీ లోపల తమ దరఖాస్తులను నంద్యాల జిల్లా దేవదాయ శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు దేవస్థాన కార్యాలయం లో సంప్రదించాలని తెలిపారు.

# అహోబిలంలో ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ మండలం ఎగువ అహోబిలంలో సోమవారం సాయంత్రం ప్రేమ జంట పురుగుమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. రుద్రవరం మండలం చిలకలూరు గ్రామానికి ఎల్లప్ప నాయుడు, ఆళ్లగడ్డ మండలం బత్తలూరు గ్రామానికి చెందిన పూల వాసంతి ఇద్దరి నడుమ ప్రేమ వ్యవహారం కొనసాగింది. కాగా ఇటీవల ఎల్లప్ప నాయుడుకు మరో యువతితో వివాహమైంది. కాగా ఈరోజు ఇరువురు ప్రేమ జంట అహోబిలంలో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు గమనించి వారిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

# ప్రమాదంలో గాయపడిన వారి వస్తువులు అందజేత



బంగారు ఆభరణాలు పోలీసులకు అందజేస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలంలో కస్తూర్బా పాఠశాల వద్ద 10. 05.2025వ తేదీన జరిగిన ప్రమాదంలో కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన బొలెరో వాహనంలో దెబ్బలు తగిలిన వారికి సంబందించిన బంగారు మరియు నగదు పోయినదని వార్తాపత్రికలో వచ్చినది. కానీ ప్రమాదం జరిగిన తర్వాత పోలీసులు వారు బొలెరో వాహనంలో ఉన్న వస్తువులన్నింటిని దెబ్బలు తగిలిన వారి బంధువైన పుల్లయ్యకు అప్పగించడం జరిగింది. ప్రమాదంలో దెబ్బలు తగిలిన వారికి సదరు విషయం తెలిసిన తరువాత వారు ఇంట్లో వస్తువులు చూసుకొని వారికి సంబందించిన సామాన్లు మరియు బంగారు ఆభరణాలు మరియు నగదు అంతా ఉన్నదని ఈరోజు ప్రమాదంలో దెబ్బలు తగిలిన వారి తరపున కిట్టయ్య అను వ్యక్తి కొలిమిగుండ్ల పోలీసు స్టేషన్ వద్దకు వచ్చి తెలిపినాడు. ప్రమాద సమయంలో పోలీసులు సహకరించిన విధానికి కిట్టయ్య సంతోషం వ్యక్తం చేశారు.

## బుద్ధుడి అడుగుజాడలు..మానవాళికి వెలుగుజాడలు

**నంద్యాలలో ఘనంగా బుద్ధ జయంతి**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** బుద్ధుడు బోధించిన అష్టాంగమార్గం విశ్వానికి వెలుగు వంటిదని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడిఎ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కిశోర్ కుమార్ అన్నారు. సోమవారంనంద్యాలలోని మున్సిపల్ టౌన్ హాల్ పక్కన గల తెలుగు తల్లి ఉద్యానవనంలో(మున్సిపల్ పార్క్ ) బుద్ధపూర్ణిమ కార్యక్రమాన్ని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహితీ మిత్రులు, ఉపాధ్యాయులు,కవులు బుద్ధుడి విగ్రహానికి పూలమాలార్పణ చేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డా.కిశోర్ కుమార్ మాట్లాడుతూ బుద్ధుని జీవితం మానవాళికి ఆదర్శమన్నారు. ఆయన బోధించిన అష్టాంగమార్గాన్ని మానవులంతా అనుసరించాలని తెలిపారు.ముఖ్యఅతిథి డా.గెలివి సహదేవుడు మాట్లాడుతూ అసామాన్యుడిగా జన్మించి సామాన్యుడిగా జీవనయాత్ర సాగించిన బుద్ధుడు ప్రపంచానికి మహాయోగని పేర్కొన్నారు. బుద్ధుని అడుగుజాడలు మనందరికీ వెలుగుజాడలని, సత్యానికీ,అసత్యానికీ ఉన్న భేదాన్ని తెలుసుకొని జ్ఞానోదయం పొందాలన్నారు.ఎంఈవోలు రామసుబ్బయ్య, మనోహరరెడ్డి వివిధ సాహితీ సంఘాల ప్రతినిధులు అన్నెం శ్రీనివాసరెడ్డి, అవ్వారి శేషఫణి, డా.నీలం వెంకటేశ్వర్లు కవులు మాబుబాష, నీలకంఠమాచారి పాల్గొన్నారు.

# ఉపాధి పనులు కల్పించండి

**ఉపాధి బిల్లులు మంజూరు చేయించండి**

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మండలంలోని ఎస్ లింగం దిన్నె గ్రామంలో ఉపాధి పనులు కల్పించాలని అలాగే చేసిన పనికి బిల్లులు మంజూరు చేయించాలని ఎంపీడీవో మహబూబ్ ఖాన్ కు సోమవారం గ్రామానికి చెందిన అమడాల రమణ వినతి పత్రం సమర్పించారు. మార్చి నెల 3 నుండి జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో తాను ,తన కుటుంబ సభ్యులు పనులు చేయడం జరిగిందని ఇప్పటికీ ఆ పనులకు మాకు డబ్బు పడలేదని విన్నవించారు. అలాగే మే ఐదు నుండి ఆ గ్రామంలో ఉపాధి పనులు నిలుపుదల చేయడం జరిగిందన్నారు . అధికారులు మా మీద దయ ఉంచి ఉపాధి పనుల బిల్లులు మంజూరు తో పాటు ఉపాధి పనులు కల్పించాలని కోరుతున్నామన్నారు.

# పిజిఆర్‌ఎస్‌కు రెండు దరఖాస్తులు



ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో సోమవారం అధికారులు వేరు వేరుగా పిజిఆర్ఎస్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజల నుండి ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు దరఖాస్థులను స్వీకరించారు.విస్తీర్ణంలో తేడా సరిచేసి ఆన్లైన్ పొందుపరుచుటకు గాను, పాస్ బుక్ మ్యుటేషన్ కొరకు దరఖాస్తులు వచ్చాయని వాటిని నిర్ణత సమయంలో దరఖాస్తును నాణ్యతతో పరిశీలించి పరిష్కరిస్తామని ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు, మండల ఎ.ఓ. మల్లేష్ కుమార్ మాత్రమే పాల్గొన్నారు.అటుఎంపీడీఓ రాణెమ్మ, ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి,ఉపాధి హామీ ఎపిఓ. రామన్న మాత్రమే పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి వివిధ శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.

## కంబాలపాడులో ఉపాధి హామీ ద్వారా మొక్కల పెంపకం



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కంబాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాది హామీ పథకం ద్వారా మొక్కల పెంపకం చేపట్టామని మాజీ జడ్పిటీసీ సభ్యులు కె.యి జయన్న తెలిపారు.అంతకు ముందుగా కంబాలపాడు గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్రప్వామి అలయంలో కె.యి జయన్న దంపతులు శ్రీ వీరబ్రహ్మేంద్రప్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమంలో కె.యి జయన్న మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా నాటిన నేటీ మొక్కలే రేపటి వృక్షాలౌతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు కె.యి జయమ్మ,కె.యి హరి శంకర్ గౌడు,పద్దల ఈశ్వరయ్య, బి.భాస్కర్‌రెడ్డి,ఇంకా పలువురు నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపరాదు-ఎస్ఐ. పరమేష్ నాయక్



తనిఖీ చేస్తున్న ఎస్ఐ.పరమేష్ నాయక్

**సి. బెళగల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల ప్రజలు మద్యం సేవించి వాహనాలను నడపరాదని సోమవారం ఎస్ఐ. పరమేష్ నాయక్ తెలిపారు.మండలంలో గడచిన రెండు రోజులనుండి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఐదుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పరచగా కోర్ట్ ఒకొక్కరికి రూ.5000/- చొప్పున జరిమానా విధించిందని ఎస్ఐ. పరమేష్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా మండల ప్రజలనుద్దేశించి ఎస్ఐ. పరమేష్ నాయక్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడపరాదని,18ఏళ్ల లోపు యువకులకు బైక్ లు ఇవ్వరాదని, రోడ్డు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# గీత కులాల మద్యం దుకాణానికి దరఖాస్తు చేసుకోండి

**- గౌడ కులస్తులు మాత్రమే అర్హులు**
**- ఎక్సైజ్ సీఐ ఎస్ .రామాంజనేయులు నాయక్**



**పగిడ్యాల మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లాకు చెందిన గీతా కులాలు మరియు గౌడ్ కులస్తులు మాత్రమే పగిడ్యాల మండలంలోని గీతా కులాల మద్యం దుకాణానికి దరఖాస్తులు చేసుకోవాలని నందికొట్కూరు ఎక్సైజ్ సీఐ ఎస్ .రామాంజనేయులు నాయక్ తెలిపారు. సోమవారం నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఇచ్చిన గెజిట్ మేరకు 15వ తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు పగిడ్యాల మండలంలోని గీతకులాల మద్యం దుకాణానికి కేవలం గౌడ కులస్తులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.నంద్యాల జిల్లాకు చెందిన వారు మాత్రమే అర్హులన్నారు.సంబంధిత మండల తహాశీల్దార్ వద్ద కుల ధ్రువీకరణ పత్రము పొంది దరఖాస్తు సమర్పించాలి.ఒక్కోదరఖాస్తుకు నాన్‌రిఫండబుల్ ఫీజు రూ.2,00,000 నుడి.డి.రూపంలో కానీ, చలనా రూపంలో సమర్పించవచ్చు.ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానములో దరఖాస్తు సమర్పించవచ్చు.2024-25 లైసెన్సు సంవత్సరమునకు రూ.11,45,834 లైసెన్సు ఫీజు చెల్లించాలి.2025-26 లైసెన్సు సంవత్సరమునకు రూ. 30,25,000 లైసెన్సు ఫీజు చెల్లించాలి.మరిన్ని వివరాలకు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్: 8008828467, నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. రామాంజనేయులు: 9440902576 నంబరుకు సంప్రదించాలని ఆయన కోరారు.

# తలుపులైతే తెరిచారు.. సిబ్బంది లేరంటా..!!

**సిబ్బంది లేక వెనుతిరిగిపోతున్న ప్రజలు**
**కార్యాలయంలో సిబ్బంది లేకున్నా.. ఫ్యాన్లు మాత్రం గిరగిరా తిరుగుతున్నాయంటా..!!**
**పట్టించుకోని మండల అభివృద్ధి అధికారి**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక గ్రామ సచివాలయ కార్యాలయంనెం-1లో సోమవారం ఉదయం కార్యాలయం వాకిలి తలపులైతే తెరచకొన్నాయి.కానిఫ్యాన్ల మాత్రం గిరగిరా తిరుగుతున్నాయంటా. అయితే వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు సిబ్బంది కోసం ప్రజలు పడిగాపులు పడాల్సి వచ్చింది. అయినా సిబ్బంది మాత్రం 12గంటలైన ఏ ఒక్కరూ రాక పోవడంతో కార్యాలయం బోసిపోయింది.దీంతో ప్రజలు వెనుతిరిగి పోతూ సిబ్బందికి అదికారులకు శాపనార్థాలు పెట్టి వెళ్లి పోతున్నారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయం ముందు గ్రామ సచివాలయం నెంబరు - 1లో కార్యాలయం ఉన్న కనీసం ఎంపిడిఓ. ఇవోఆర్డీ కాని తనిఖీలు కూడా చేయడం లేదని. విధులకు దుమ్మా కొడుతున్న సిబ్బంది పై ఏలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు. అలాగే ఎంపిడిఓ. ఇవోఆర్డీ అధికారులు కాని కనీసం గ్రామ సచీవాలయాలు కూడా తనిఖీలు నిర్వహించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**వివరణ :** పెద్దకడుబూరు గ్రామంలో స్థానిక గ్రామ సచీవాలయం నెం-1లో సోమవారము 12గంటలైన సిబ్బంది లేక పోవడం పై ఎంపిడిఓ ప్రభావతిదేవి మేడమ్ మేజర్ న్యూస్ రిపోర్టర్ వివరణ కోరగా అందుకు అమె మాట్లాడుతూ సచీవాలయంలో పని చేస్తున్న కొంతమంది సిబ్బంది సెలవు లోను మరికొందరు ఆన్ డ్యూటీలో ఉన్నారని అమె వివరణ ఇచ్చారు.

# వీర జవాన్ మురళీ నాయక్‌కు నివాళి

**కొవ్వొత్తులతో నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు**




కొవ్వొతులతో నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో మృతిచెందిన వీర జవాన్ మురళి నాయక్ కు టీడీపీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం స్థానిక సోమప్ప సర్కిల్ లోపాకిస్తాన్ యుద్ధంలోమృతిచెందిన జవాన్లకు వారు కొవ్వొత్తులతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ పాకిస్తాన్‌తో యుద్ధం చేసే సమయంలో దేశ రక్షణ కోసం శక్తి వంచన లేకుండా పోరాటంచేసిప్రాణాలు విడవడం బాధాకరమైన, ఆయన చేసిన ప్రాణ త్యాగం ఎన్నటికీ మరువలేరన్నారు. వీరమరణం పొందిన మురళి నాయక్ కన్న తల్లిదండ్రులకు దేశ ప్రజలంతా వందనాలు తెలుపుతున్నామన్నారు. మురళి నాయక్, సచిన్ యాదవ్ రావు త్యాగాన్ని ఈ దేశం ఎప్పటికీ మర్చిపోతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాందాస్ గౌడ్, మిఠాయి నరసింహులు, బందే నవాజ్, మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, మాచాని మహేష్, కొండయ్య చౌదరి, అమానుల్లా, కటారి రాజేంద్ర, కామర్తి మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, టౌన్ బ్యాంక్ చైర్మన్ ఉరుకుందయ్య శెట్టి, బండా నర్సప్ప, అంజి, దేవేంద్ర, జయన్న, రామకృష్ణ, అబ్దుల్లా, మహిళా కార్యకర్తలు, పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్,మేజర్‌న్యూస్ :**

బనగానపల్లె మండల పరిధిలోని నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.1,50,000/- లు విరళాన్ని ఆదోని వాస్తవ్యులు గుమ్మనూరి రాజేశ్వరీ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేద పండితులకు అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారికి సహస్ర దీపాలంకరణ, పల్లకీ సేవ

**బనగానపల్లెరూరల్,మేజర్‌న్యూస్ :** నందవరం చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు పౌర్ణమిని పురస్కరించుకొని ఉదయం అమ్మవారి మూలమూర్తికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తికి విశేష అలంకరణ చేసి పల్లకిసేవ మరియు సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.



అమ్మవారి పల్లకి సేవ దృశ్యం

## అనాధ విద్యార్థినికి రూ.3 వేలు ఆర్థిక సాయం..



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలం పడకండ్ల గ్రామానికి చెందిన సుప్రియ అనే విద్యార్థిని పదవ తరగతి పరీక్షలలో 600 మార్కులకు గాను 545 సాధించడంతో సోమవారం బౌద్ధ రామసేవ సమితి సభ్యులు రూ .3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎలికంటి రామయ్య, నారాయణమ్మల కుమారుడు మురార్జీ ఈ పారితోషకం అందజేశారు. ఈ కార్యక్ర మంలో నారాయణ వజ్రాలు, గోపాల్ గ్యాస్ పుల్లయ్య నాగరాజు రామకోటి శ్రీపతి మార్కండేయ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సమస్యలను పరిష్కరించాలి



అర్జీలు స్వీకరిస్తున్న ఇంచార్జ్ కలెక్టర్ నవ్య

– ఇంఛార్జ్ కలెక్టర్ బి నవ్య



పాల్గొన్న అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా వారి సమస్యలను పరిష్కరించాలని ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఆమె ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అనంతరం ఆమె ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సిఎంఓ గ్రీవెన్సీ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. గ్రామసభల ద్వారా అర్హులైన కౌలు రైతులను గుర్తించాలని వారికి సిసిఆరిసి కార్డులు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా చెన్నకేశవుని రథోత్సవం

**– రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి**



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి భూదేవి సహిత చెన్నకేశవ స్వామి, మండలంలోని శకునాల గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సహిత చెన్నకేశవ స్వామి రథోత్సవం ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో కన్నుల పండుగలా జరిగింది. ఓర్వకల్లు, శకునాల గ్రామాల్లో చెన్నకేశవుని రథోత్సవంలో ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని లాగారు. ముందుగా ఆలయ ఈఓ, అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. రథాన్ని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి రథంపై శ్రీదేవి భూదేవి సహిత చెన్నకేశవ స్వామి విగ్రహ మూర్తులను ఆసీనులను చేశారు. ముందుగా రథం ముందు రతాంగబలి, కూష్మాండ బలి నిర్వహించారు. అనంతరం రథాన్ని పురవీధుల గుండా ఊరేగించారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శకునాల గ్రామంలో చంద్రమౌళీశ్వరరెడ్డి, బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, ఓర్వకల్లు గ్రామంలో గోవిందరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, ఆయా గ్రామాల పెద్దలు, ఆలయ చైర్మన్‌లు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బుడ్డా



సిద్దాపురం చెరువు జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** సిద్దాపురం చెరువు జంగిల్ క్లియరెన్స్ పనులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. సోమవారం సిద్దాపురం చెరువు ఎత్తిపోతల పథకంలో భాగంగా చెరువు కట్టపై చేపట్టిన జంగిల్ క్లియరెన్స్ పనులను స్వయంగా వెళ్ళి ఎమ్మెల్యే బుడ్డా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ సిద్దాపురం ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరందించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించామన్నారు. కంపచెట్లు, వివిధ పొదల వల్ల సిద్దాపురం చెరువు దెబ్బతినకుండా ఉండేందుకు జంగిల్ క్లియరెన్స్ పనులను తానే చేయిస్తు పర్యావేక్షించామన్నారు. సిద్దాపురం చెరువు కింద ఇంకా పిల్ల కాల్వలు పూర్తి కాలేదని, వాటిని కూడా పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందించేలా చూస్తామన్నారు. సాగునీరందితే రైతుల పొలాలు పచ్చగా పండి వారి కుటుంబాలు కూడా పచ్చగా ఉంటాయని నాడు తమ తండ్రి బుడ్డా వెంగళ రెడ్డి సిద్దాపురం ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి సిద్దాపురం ఎత్తిపోతల పథ కాన్ని పూర్తి చేస్తే వైసిపి పాలనలో ఎత్తిపోతల పథకం నిర్వహణను గాలికొదిలేశారని విమర్శించారు. రైతు ప్రభుత్వం అంటూనే రైతులను నట్టేట ముంచిందని అన్నారు. కూటమి పాలన లో రైతులకు అండగా నిలిచి సిద్దాపురం చెరువు ద్వారా సాగునీరందిస్తామని అన్నారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## పిఎం సూర్యఘర్ పథకానికి లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయండి



పిఎం సూర్యఘర్ పై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి సూర్యఘర్ పథకానికి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్ళపై సోలార్ పలకాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ధేశించిందని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టర్ చాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం సూర్యఘర్ పథకం కింద కేటాయించిన లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 1,10,348 వినియోగదారులు నమోదు కాగా 87,862 దరఖాస్తులు అర్హత పొందాయని మిగిలిన దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేసేలా స్పెషల్ అధికారులు, ఎంపిడిఓలు, ఏఈలు చర్యలు తీసుకోవాలన్నారు. సోలార్ పలకాలు అమర్చే వెండర్ పేరు, ఫోన్ నెంబర్ వివరాలను స్పెషల్ ఆఫీసర్లకు అందజేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని జూన్ 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇళ్ళను ప్రారంభిస్తున్నారన్నారు. జిల్లా కు కేటాయించిన 9432 గృహాల లక్ష్యాన్ని ఇళ్ళ నిర్మాణాలను మే 31వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. కేటాయించిన లక్ష్యంలో ఇప్పటి వరకు 2857 ఇళ్ళు పూర్తి చేశారని మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వేతనదారులకు ప్రతి రోజు పనిదినాలు తప్పనిసరిగా కల్పించి ఉపాధి వేతనదారుల సరాసరి దినసరి రేటును గణనీయంగా పెంచాలని క్షేత్రస్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఆర్ఓ వాటర్ ప్లాంట్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని మండలం మండిగిరి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం నుండి ఏటువంటి అనుమతులు తీసుకోకుండా నీటిదోపిడి చేస్తున్న ఆర్ఓ వాటర్ ప్లాంట్ల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేష్, నాగరాజు, తదితరులు గ్రీవెన్స్‌లో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పంచాయతీ పరిధిలో సుమారు 8 వాటర్ ప్లాంట్లు ఉన్నాయని వాటికి ఏటువంటి అనుమతులు మంజూరు కాలేదని స్వయాన మండిగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాతపూర్వకంగా ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత వారందరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు సబ్ కలెక్టర్‌ను కోరారు.

## చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న కాటసాని



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని శకు నాల గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సహిత చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవంలో సోమవా రం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రె డ్డి పాల్గొని ప్రత్యేక పూజ లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో కాటసానికి స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో శకునాల వైసిపి నాయకులు బీరం శివరాం పుల్లారెడ్డి, శివారెడ్డి, పలువురు వైసిపి నాయకులు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగ సమస్యలను పరిష్కరించాలి

**:– నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు**



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కమీషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందేవిధంగా నిర్దేశిత గడువులోగా వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయలలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 10అర్జీలు వచ్చాయి. అర్జీదారుల నుండి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విచారణ చేసి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం : నంద్యాల జిల్లా ఎస్పీ

**– పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 84 ఫిర్యాదులు**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. బొమ్మలసత్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేధిక కార్యక్రమంలో ఫిర్యాదుల ను ఆయన స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి 84 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. నిర్ణీత గడువులోపల ఫిర్యాదులను పరిష్కరిం చాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. చట్టపరిధిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ